GHMC
hmda Growing Global
TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595


# క్రైమ్ THE మిర్రర్®
Voice of Anti Corruption
## తెలంగాణ జిల్లాలు
సోమవారం 27-04-2026 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్


యాసంగి ధాన్యం కొనుగోళ్లు సజావుగా సాగే పరిస్థితి కనిపించడం లేదు. కొనుగోళ్ల కోసం జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు చేస్తున్నా ధాన్యాన్ని దింపుకోవడానికి రైస్ మిల్లర్లు ఆసక్తి చూపడం లేదు. యాసంగిలో పండిన ధాన్యం బాయిల్డ్ రైస్‌కు మాత్రమే అనుకూలంగా ఉంటుంది. కేంద్రం రా రైస్ మాత్రమే తీసుకుంటామని చెబుతోంది. బాయిల్డ్ రైస్‌ను పరిమితంగానే తీసుకోవడానికి అంగీకరించడంతో కొనుగోళ్ల విషయంలో చిక్కుముడి పడింది. యాసంగిలో పండించిన ధాన్యం బియ్యంగా మార్చే క్రమంలో విరిగిపోయి 50 శాతం మాత్రమే బియ్యం, మిగతాది నూక వస్తుంది. దీంతో మిల్లర్లు ఆ ధాన్యం తీసుకోవడానికి విముఖత చూపిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం సివిల్ సప్లయిస్ శాఖ ద్వారా రాష్ట్రం నుంచి సేకరించే బియ్యంలో 40 శాతం మాత్రమే తీసుకుంటామని, మిగతాది రా రైస్ పెట్టాలని నిబంధన విధించింది. రాష్ట్ర ప్రభుత్వం ఈ పంటకు బాయిల్డ్ బియ్యం కోటాను పెంచాలని చేసిన విజ్ఞప్తిని కేంద్రం పట్టించుకోక పోవడంతో కొనుగోళ్లు సజావుగా సాగుతాయా లేదా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.



# కొనుగోళ్లు సజావుగా సాగేనా?

- ముమ్మరంగా వరి కోతలు
- ధాన్యం దింపుకునేందుకు ముందుకు రాని మిల్లర్లు
- బాయిల్డ్ రైస్ కోటా పెంచని కేంద్రం
- రా రైస్ ఇచ్చేందుకు మిల్లర్ల వ్యతిరేకత



## రైతులు కొనుగోలు కేంద్రాల్లో పోసిన ధాన్యాన్ని వెంటనే ప్రభుత్వం కొనుగోలు చేయాలి

- ప్రజాప్రభుత్వంలో రైతులకు ఇబ్బందులు
- కొనుగోలు కేంద్రాలకు లారీలు రాకపోవడంతో ఇబ్బందులు
- ఆరబెట్టినా ధాన్యం కొనుగోలు కాకపోవడంతో మానసికంగా కుంగిపోతున్న రైతులు
- కొనుగోలు చేసిన ధాన్యం లారీల నుంచి దిగుమతి చేసుకోకుండా నానా సాకులు చూపిస్తూ బస్తాకు2కిలోల పైన కటింగులు
- రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్న రైస్ మిల్లు యాజమాన్యం
- ప్రభుత్వం అధికారులకు పట్టించుకోకపోవంతో మిల్లర్ల ఇష్టారాజ్యంమే

3లో

## పక్కదారి పట్టిన ‘పాఠశాల సామాగ్రి’



8లో

# కొనుగోళ్లు సజావుగా సాగేనా?

జిల్లాలో ఈసారి 2,75,550 ఎకరాలలో రైతులు వరి సాగు చేశారు. ఎకరాకు సగటున 24 నుంచి 25 క్వింటాళ్ల దిగుబడి వస్తుందని అంచనా వేశారు. ఇందులో విత్తన పంట విస్తీర్ణం 50వేల ఎకరాల పైచిలుకు ఉంటుంది. విత్తనపంట ఆయా కంపెనీలే కొనుగోలు చేస్తాయి. సుమారు 3,67,776 మెట్రిక్ టన్నుల ధాన్యం రైతులు కొనుగోలుకేంద్రాలకు తీసుకవస్తారని అధికారులు అంచనా వేశారు. ఈ ధాన్యం కొనుగోలు కోసం 318 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో 182 కొనుగోలు కేంద్రాలు, ఐకేపీ ఆధ్వర్యంలో 91 కొనుగోలు కేంద్రాలు, డీసీఎంఎస్ ఆధ్వర్యంలో 37 కొనుగోలు కేంద్రాలు, హాకా ఆధ్వర్యంలో 8 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.



### ధాన్యం కొనుగోళ్లు ప్రారంభం

కోతలు ప్రారంభమై ధాన్యం ముమ్మరంగా కొనుగోలు కేంద్రాలకు వస్తున్నది. ఇప్పటి వరకు కొనుగోలు కేంద్రాల్లో 703 మెట్రిక్ టన్నుల దొడ్డు రకం వరి ధాన్యం 36 మెట్రిక్ టన్నుల సన్న రకం వరి ధాన్యం కొనుగోలు చేశారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే రైస్ మిల్లులకు కస్టం మిల్లింగ్ కోసం పంపిస్తారు. ఈ ధాన్యాన్ని దింపుకోవడానికి మిల్లర్లు విముఖత చూపిస్తున్నారు. ఈ సీజన్‌లో కొనుగోలు కేంద్రాలకు 3,67,776 మెట్రిక్ టన్నుల ధాన్యం రైతులు తీసుకు వస్తారని అంచనా వేశారు. అలాగే మరో లక్ష టన్నుల ధాన్యం మిల్లులకు రైతులు నేరుగా విక్రయిస్తారు. రెండు రకాలుగా మిల్లులకు సుమారు ఐదు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చే అవకాశం ఉన్నది.

### మిల్లులో పేరకుపోయిన గత యాసంగి ధాన్యం

మిల్లుల్లో ఇప్పటికే గత యాసంగికి సంబంధించిన ధాన్యం నిల్వ ఉన్నది. సుమారు 1.45 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం మిల్లుల్లో పేరుకు పోయింది. కేంద్ర ప్రభుత్వం బాయిల్డ్ రైస్ 40 శాతం మాత్రమే తీసుకుంటుండడంతో ఆమేరకే మిల్లింగ్ చేసి బియ్యం పంపించారు. యాసంగిలో పండించిన ధాన్యం మర ఆడించినప్పుడు ఎక్కువ శాతం నూకగా మారుతుంది. యాభై శాతం మాత్రమే బియ్యం రావడంతో మిల్లర్లు తీవ్రంగా నష్టపోతారు. క్వింటాల్ వరి ధాన్యానికి మిల్లర్లు బాయిల్డ్ రైస్ అయితే 68 కేజీలు, రా రైస్ అయితే 67 కేజీలు తిరిగి చెల్లించాల్సి ఉంటుంది. యాసంగిలో పండిన ధాన్యంతో 50 కిలోల రా రైస్ వస్తే 17 కిలోల మేరకు నష్టాన్ని భరించి ప్రభుత్వానికి బియ్యం పెట్టాల్సి ఉంటుంది. దీంతో బాయిల్డ్ రైస్ అయితేనే తాము ధాన్యాన్ని మిల్లింగ్ కోసం తీసుకుంటామని మిల్లర్లు అంటున్నారు. గత ధాన్యం నిల్వలే ఈ కారణంగా పేరుకుని పోగా మళ్లీ కొత్తగా తీసుకోవడానికి మిల్లుల్లో స్థలం కూడా లేదని బయట నిల్వ చేస్తే వర్షాలు వస్తే తడిసి నష్టపోవాల్సి వస్తుందని వారంటున్నారు. వేసవి కాలంలో పండించే ధాన్యం కేవలం ఉమ్మడి నల్గొండ, నిజామాబాద్ జిల్లాల్లో మాత్రమే రా రైస్ తీసేందుకు అనువుగా ఉంటుంది. మార్చి నెలలోనే ఆయా జిల్లాల్లో కోతలు పూర్తవుతాయి. దీంతో బియ్యం విరగిపోయే సమస్య ఉండదు. సివిల్ సప్లయిస్ శాఖ కోరిన విధంగా 67 కిలోల బియ్యం మిల్లర్లు తిరిగి ఇచ్చేందుకు పెద్దగా సమస్య ఉండదు. ఇతర జిల్లాల్లో మాత్రం బాయిల్డ్ బియ్యం పెట్టేందుకు మాత్రమే యాసంగి వరి ధాన్యం అనుకూలంగా ఉంటుంది. దీంతో మిల్లర్లు బాయిల్డ్ రైస్ పెట్టేందుకు అనుమతి ఇవ్వాలని అప్పుడే ధాన్యం దించుకుంటామని చెబుతున్నారు. ఇప్పటికే వరి కోతలు ముమ్మరమై ధాన్యం అన్ని గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలకు వస్తున్న నేపథ్యంలో సివిల్ సప్లయిస్ శాఖాధికారులు రెవెన్యూ అధికారులు మిలర్లతో సమావేశాలు ఏర్పాటు చేసి ధాన్యం మిల్లింగ్ చేసేందుకు దింపుకోవాలని కోరుతున్నారు. మిల్లర్లు వారి సమస్యలను విన్నవిస్తూ అందుకు విముఖత చూపిస్తుండడంతో ప్రభుత్వం కొనుగోళ్లు పూర్తయ్యే వరకు కేంద్రంతో మాట్లాడి పరిస్థితిని చక్కదిద్దుతుందని ధాన్యం తీసుకోవాలని మిల్లర్లకు నచ్చచెబుతున్నారు. సోమవారం నుంచి మిల్లర్లు ధాన్యం దింపుకునేందుకు అంగీకరించారని ప్రచారం జరుగుతున్నా ఈసారి ఈ సమస్య కారణంగా కొనుగోళ్లు సజావుగా జరిగేనా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

# పోయింది 2.69 కోట్లు.. రిఫండ్ రూ.21.6 లక్షలు

మల్కాజిగిరి సైబర్‌క్రైమ్ పోలీసులు గత వారం రోజుల్లో ఐదు కేసులను ఛేదించి ఆయా కేసులలో నిందితులను అరెస్ట్ చేసినట్లు డీసీపీ నాగలక్ష్మి వెల్లడించారు. ఈ కేసుల్లో బాధితులకు రూ.21,60,112 రిఫండ్ ఇచ్చినట్లు తెలిపారు. మూడు ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్, ఒకటి డిజిటల్ అరెస్ట్, లోన్ ఫ్రాడ్ కేసులలో ఐదుగురు నిందితులను అరెస్ట్ చేసినట్లు వివరించారు.

### ఖాతాదారులతోనే..!

సైబర్ కేసుల దర్యాప్తులో మల్కాజిగిరి పోలీసులు రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉండే ఖాతాదారులపైనే దృష్టి సారిస్తున్నారు, సైబర్‌నేరగాళ్లకు ఖాతాలు సరఫరా చేస్తున్నవారు, ఆయా ఖాతాలలో డబ్బులు బాధితులు డిపాజిట్ చేసినట్లు దర్యాప్తులో తేలితే అలాంటి కేసులకు ప్రాధాన్యత ఇస్తూ మిగతా కేసులను పక్కన పెట్టేస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. కేసుల మూలాల వరకు వెళ్లి నిందితులను పట్టుకోవడం, మూల్ ఖాతాలకు సూత్రధారులెవరో గుర్తించి ఆయా నెట్‌వర్క్‌ను ఛేదించడంపై దృష్టి సారించడం లేదని బాధితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.దఐదు కేసులలో సుమారు రూ. 2.69 కోట్లు నష్టపోగా పోలీసులు కేవలం రూ.21.60 లక్షలు రిఫండ్ ఇప్పించారు. బాధితులు ఎన్‌సీఆర్‌పీ పోర్టల్‌లో ఫిర్యాదు చేయడంతో అక్కడి నుంచి నేరగాళ్ల బ్యాంకు ఖాతాలను ఫ్రీజ్ చేయడంతో పోలీసులు ఆ దిశగా దర్యాప్తు జరుపుతూ ఫండ్ తెప్పిస్తూ అంతటితోనే ఆయా కేసుల దర్యాప్తు పూర్తయ్యిందనే బావనతో ఉన్నారనే విమర్శలు వస్తున్నాయి. లోతైన దర్యాప్తు జరిపితే కీలక సైబర్‌నేరగాళ్లను పట్టుకోవడం, మూల్ ఖాతాల నెట్‌వర్క్‌ను తెగొట్టి, సూత్రధారుల వరకు కూడా వెళ్లేందుకు అవకాశాలున్నా ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదని సామాన్య ప్రజలు ఆరోపిస్తున్నారు.

# తప్పుడు సమాచారంతో పెళ్లి సంబంధం

బంజారాహిల్స్, ఏప్రిల్ 26: 'ఉద్యోగం విషయంలో అబద్ధం చెప్పి భారీగా కట్నకానుకలు తీసుకొని,. ఎంగేజ్‌మెంట్ కోసం భారీగా ఖర్చుపెట్టిన తర్వాత పెళ్లి రద్దు చేసుకున్నారు..' అంటూ పెళ్లి కుమార్తె తల్లి ఇచ్చిన ఫిర్యాదుతో పెళ్లికొడుకుతో పాటు కుటుంబసభ్యులపై కేసు నమోదైంది. మరోవైపు తమ ఇంటిమీదకు వచ్చి దాడికి పాల్పడ్డారంటూ పెళ్లికొడుకు తండ్రి ఇచ్చిన ఫిర్యాదుతో పెళ్లి కుమార్తె తల్లితోపాటు మరికొంతమందిపై మరో కేసు నమోదైంది. జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్న ఘటనల వివరాలు ఇలా ఉన్నాయి. రాజేంద్రనగర్‌లోని గ్రీన్ వాక్‌వేస్ విల్లాస్‌లో నివాసం ఉంటు న్న టీడీపీ నేత, నోవా మెడికల్ కళాశాలల చైర్మన్ ముత్తంశెట్టి కృష్ణారావు, డా.విజయనిర్మల కుమార్తెతో జూబ్లీహి ల్స్ రోడ్ నెం.10లోని ఎంపీ, ఎమ్మెల్యే కాలనీలో ని వాసం ఉంటున్న దివీస్ ఫార్మా కంపెనీ ఉద్యోగి పెండ్యా ల సాయి అక్షయ్‌కుమార్‌కు పెండ్లి సంబంధం కుదిరింది. తమ కుమారుడు దివీస్ ఫార్మా సంస్థలో ఉన్నత స్థా యిలో ఉద్యోగం చేస్తున్నాడని, త్వరలో మరింత పెద్దస్థాయిలోకి వెళ్లనున్నాడని పెండ్యాల సుధాకర్, అతడి భా ర్య ఉషా పెండ్యాల తదితరులు నమ్మబలకడంతో రూ. 1కోటి వరకట్నంతోపాటు ఖరీదైన బహుమతులు, బీఎండబ్ల్యూ కారు, ఖరీదైన వాచీ ఇచ్చారు. కాగా ఎంగేజ్‌మెం ట్ అయిన కొన్ని రోజులకే రెండు కుటుంబాల మధ్య వివాదాలు ప్రారంభమయ్యాయి. పెళ్లికొడుకు ఉద్యోగం విషయంలో అబద్ధాలు చెప్పారని, వరకట్నం అవసరం లేదని ముందు చెప్పి భారీగా కట్నకానుకలు డిమాండ్ చేస్తున్నారని పెళ్లికుమార్తె కుటుంబసభ్యులు ఆరోపించా రు. దీంతో పెళ్లి రద్దు చేసుకుంటున్నామని పెండ్యాల సుధాకర్ తెలిపారు. తాము ఇచ్చిన కట్న కానుకలు, ఎంగేజ్‌మెంట్ కోసం పెట్టిన ఖర్చును వెనక్కి ఇవ్వాలని కోర గా డబ్బులు వెనక్కి ఇవ్వకపోవడంతో పాటు తమ కుటు ంబంపై తప్పుడు ప్రచారం చేస్తున్నారంటూ రెండ్రోజుల క్రితం నోవా మెడికల్ కాలేజ్ చైర్ పర్సన్ డా.విజయనిర్మలతో పాటు సుమారు 70మంది వ్యక్తులు జూబ్లీహిల్స్ రోడ్ నెం.10లోని ఎంపీ, ఎమ్మెల్యే కాలనీలోని పెండ్యా ల సుధాకర్ ఇంటివద్దకు వచ్చారు. వాచ్‌మెన్‌ను తోసేయడంతో పాటు గేట్లు విరగ్గొట్టి లోనికి ప్రవేశించారు. ఫర్నిచర్, సీసీ కెమెరాలను ధ్వంసం చేశారు. పెండ్యాల సుధాకర్ కుటుంబసభ్యులను చంపేస్తామంటూ వార్నిం గ్ ఇచ్చారు. దీంతో తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఈ మేరకు సుధాకర్ డయల్ 100కు ఫోన్ చేయగా జూబ్లీహిల్స్ పోలీసులు అక్కడికి చేరుకుని ఇరువర్గాలను శాంతింపజేశారు. తమ ఇంటిమీదకు వచ్చి దాడికి పాల్పడ్డ డా.విజయనిర్మలతో పాటు ఆమె అనుచరులపై చర్యలు తీసుకోవాలంటూ పెండ్యాల సుధాకర్ ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు. కాగా తప్పుడు సమాచారంతో పెళ్లి సంబంధం కుదుర్చుకోవడమే కాకుండా భారీగా వరకట్నం డిమాండ్ చేసి, ఎంగేజ్‌మెంట్ చేసుకున్న తర్వాత పెళ్లి రద్దు చేసుకోవడంతో తమ కుమార్తె తీవ్ర డిప్రెషన్‌కు గురైందని, దీనికి బాధ్యులైన పెండ్యాల సాయి అక్షయ్, అతడి తండ్రి పెండ్యాల సుధాకర్, తల్లి పెండ్యాల ఉష, సోదరి క్రితి పెండ్యాలపై చర్యలు తీసుకోవాలని పెళ్లి కుమార్తె తల్లి డా.విజయనిర్మల జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా వరకట్న నిషేధ చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



## భారతీయ జనత పార్టీ దళిత మోర్చా మండల కార్యవర్గ సమావేశం



- దళిత మోర్చా మండల అధ్యక్షులు గుండెపోగు క్రాంతి

**క్రైమ్ మిర్రర్ పాలేరు :** నేలకొండపల్లి మండలం కొత్త కొత్తూరు లో జరిగిన ఈ సమావేశానికి ముఖ్యం అతిధిగా బీజేపీ నేలకొండపల్లి మండల అధ్యక్షులు పాగర్తి సుధాకర్ హాజరు కావటం జరిగింది ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతు భూమి లేని దళితులకు 3 ఎకరాల భూమి ఇవ్వాలని అదేవిదంగా బ్యాంక్ తో సంబంధం లేకుండా రాజ కార్పొరేషన్ ధ్వరా నిరుపేద దళితులకు 5లక్షలు ఋణం ఇవ్వాలని ప్రభుత్వం ని కోరారు, నిరుపేద ఇల్లు లేని దళితులకు ఇళ్ల స్థలం కేటాయించి ప్రభుత్వం ఇల్లు కేటాయించాలి దళితుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని ప్రభుత్వం ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బీజేపీ మండల ప్రధానకార్యదర్శి మల్లెబోయిన గోవిందరావు, దళిత మోర్చా జిల్లా మాజీ అధ్యక్షులు సూరేపల్లి జ్ఞానరత్నం, కొదమగుండ స్వామి దాసు, టీ సతీష్, కే నాగరాజు, ం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేలకొండపల్లిలో ఘనంగా వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకలు



**క్రైమ్ మిర్రర్ పాలేరు:** నేలకొండపల్లి గ్రామంలో ఈరోజు ఘనంగా వాసవి కన్యక పరమేశ్వరి జయంతి వేడుకలు స్థానిక సత్య సాయిబాబా మందిరంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి గా కందాల పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు అమ్మవారి జయంతిని పురస్కరించుకొని అమ్మవారికి కుంకుమ పూజ నిత్యభిషేకంలో పాల్గొన్నారు ప్రజలు అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్ శ్రీ రామ వెంకటలక్ష్మి, జల్ల వెంకటరమణ జిల్లా వెంకటరమగుప్త గెల్లా కృష్ణారావు మరియు వాసవి క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## ఆడపడుచు పెళ్లికి ఏజేఆర్ ఫౌండేషన్ పెళ్లి కానుక



**క్రైమ్ మిర్రర్ వలిగొండ:**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని పైల్వాన్ పురం గ్రామానికి చెందిన దుబ్బ లక్ష్మీబాయి అంజయ్య ల కుమార్తె ప్రియాంక విహావేడుకలు ఎంఎంఎస్ ఫంక్షన్ హాల్ లో జరిగిన వివాహ మహోత్సవ వేడుకలలో ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ మహోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ ఆడపడుచు పెళ్లి కానుకగా 10,000/- రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువత ఏ జే ఆర్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మునుగోడులో అంబేద్కర్ సంఘం నూతన కమిటీ నియామకం

- అధ్యక్షుడిగా పెరుమాళ్ళ ప్రణయ్ కుమార్



**మునుగోడు ఏప్రిల్ 26 (క్రైమ్ మిర్రర్) :** మునుగోడులో అంబేద్కర్ సంఘం సమావేశం నిర్వహించి నూతన కమిటీని ఆదివారం ఎన్నికలు నిర్వహించి నియమించారు..సంఘం అధ్యక్షుడుగా పెరుమాళ్ళ ప్రణయ్ కుమార్ ఎన్నికయ్యారు., ఉపాధ్యక్షుడిగా ముచ్చపోతుల శ్రీకాంత్,ప్రధానకార్యదర్శిగ బెల్లపు బాల శివరాజు,కోశాధికారిగా ముచ్చపోతుల తరుణ్,సాంస్కృతిక కార్యదర్శి పెరుమాళ్ళ నరసింహ,ప్రచార కార్యదర్శిగా గోలి శ్రీనివాస్,క్రీడల కార్యదర్శిగా దాసరి సాయిచంద్ తోపాటు కమిటీ సభ్యులుగా నియమించబడ్డారు..గౌరవ సభ్యులు గాదరి శరణార్థి, గోలి చెన్నకేశవులు,ముచ్చపోతుల నరసింహ, పెరుమాళ్ళ ప్రమోద్ కుమార్ సమక్షంలో ఎన్నికలు నిర్వహించారు.నూతన అధ్యక్షుడు ప్రణయ్ కుమార్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో నాకు బాధ్యత అప్పజెప్పినందుకు ,సంఘం బలోపేతానికి కృషి చేస్తానని ,ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.నూతనంగా ఎన్నికయిన కమిటీనీ శాలువాలతో సన్మానించారు..గోలి మారయ్య,గోలి చంద్రమౌళి,లక్క యాదగిరి,లక్క స్వామి,పెరుమాళ్ళ వెంకటేశ్వర్లు,పోగుల దేవేందర్, కులస్తులు, అంబేద్కర్ సంఘం సభ్యులు పాల్గొన్నారు...

# రైతులు కొనుగోలు కేంద్రాల్లో పోసిన ధాన్యాన్ని వెంటనే ప్రభుత్వం కొనుగోలు చేయాలి

- ప్రజాప్రభుత్వంలో రైతులకు ఇబ్బందులు
- కొనుగోలు కేంద్రాలకు లారీలు రాకపోవడంతో ఇబ్బందులు
- ఆరబెట్టినా ధాన్యం కొనుగోలు కాకపోవడంతో మానసికంగా కుంగిపోతున్న రైతులు
- కొనుగోలు చేసిన ధాన్యం లారీల నుంచి దిగుమతి చేసుకోకుండా నానా సాకులు చూపిస్తూ బస్తాకు2కిలోల పైన కటింగులు
- రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్న రైస్ మిల్లు యాజమాన్యం
- ప్రభుత్వం అధికారులకు పట్టించుకోకపోవంతో మిల్లర్ల ఇష్టారాజ్యంమే



**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 26:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కొరటికల్ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద కోరటికల్ మాజీ సర్పంచ్ కోల సత్తయ్య గౌడ్ రైతులు కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు కాక వారు పడుతున్న ఇబ్బందులు చూసి చలించిన సందర్భంగా సత్తయ్య గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రైతులు పండించిన పంటను కొనుగోలు చేయాలి దాదాపు 80 లారిల వరి ధాన్యం కోరటిల్ ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఉన్నట్లు తెలిపారు.అధికారులు పట్టించుకోక లారీలు రాకపోవడంతో రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారు.రెండు మూడు లారీలు లోడు అయి మిల్లర్ల వద్ద వెయిటింగ్ లో ఉన్నాయి దీనిని వెంటనే స్థానిక ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పట్టించుకొని జిల్లా కలెక్టర్ మరియు సంబంధిత అధికారులకు తెలియజేసి వెంటనే ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు.లేని యెడల మండల కేంద్రములోని రైతులంత ఏకమై ధర్నాలు రాస్తారోకోలు చేసి జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పెండెం పురుషోత్తం,మోత్కూర్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ సోలిపురం లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ మండల కార్యదర్శి సోలిపురం రామ్ రెడ్డి, బీఆరెస్ గ్రామ శాఖ సెక్రెటరీ జనరల్ చుంచు శ్రీనివాస్, వార్డు సభ్యులు చిన్నం యాదగిరి, చుంచు నాగరాజు రైతులు నాగుల అంజయ్య,పన్నాల ఎల్లారెడ్డి, బెజ్జరబోయిన లక్ష్మణ్, చుంచు రాజయ్య, చుంచు నర్సయ్య,చామకూర నర్సయ్య, బస్వ రాములు తదితరులు పాల్గొన్నారు.

# మెగా జాబ్ మేళాకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే కుంభం



**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** భువనగిరినియోజకవర్గంలో నిరుద్యోగ సమస్యను తగ్గించి యువతకు విస్తృతంగా ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రెస్ మీట్‌లో ఎమ్మెల్యే మాట్లాడుతూ, సామాజిక బాధ్యతగా యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని కుంభం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ భారీ జాబ్ మేళాను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. మే 8,9,10 తేదీలలో భువనగిరి పట్టణంలోని న్యూ డైమెన్షన్ హైస్కూల్ ప్రాంగణంలో ఈ జాబ్ మేళానిర్వహించబడనుంది. భువనగిరినియోజకవర్గంతో పాటు పరిసర ప్రాంతాల యువత కూడా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ మెగా జాబ్ మేళాలో దేశవ్యాప్తంగా ప్రముఖ కంపెనీలు పలు రంగాల్లో ఉద్యోగ అవకాశాలను కల్పించనున్నాయి. సుమారు 20 కి పైగా సంస్థలు పాల్గొని 3500కి పైగా ఖాళీలను భర్తీ చేయనున్నట్లు తెలిపారు. అర్హతలు 10 వతరగతి,ఇంటర్,డిగ్రీ, డిప్లొమా,ఐటీఐ ఇంజనీరింగ్ ఇతర టెక్నికల్ అర్హతలు జీతం12,000 నుండి 40,000 వరకు అర్హతలు,నైపుణ్యాల ఆధారంగా,యువత స్వయం ఆధారితంగా ఎదగాలంటే ఇలాంటి అవకాశాలను అందిపుచ్చుకోవడం అవసరమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ జాబ్ మేళా ద్వారా వేలాది మంది యువతకు నేరుగా ఉద్యోగాలు లభించే అవకాశం ఉందని తెలిపారు. అభ్యర్థులు తమ రిజ్యూమ్,ఆధార్ కార్డ్,పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు మరియు విద్యార్హతల సర్టిఫికెట్లు తీసుకొని హాజరు కావాలని సూచించారు. ముందస్తు నమోదు చేసుకున్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుందని తెలిపారు. భువనగిరి నియోజకవర్గాన్ని ఉపాధి అవకాశాల కేంద్రంగా అభివృద్ధి చేయడం,నిరుద్యోగ యువతకు స్థిరమైన జీవనోపాధి కల్పించడం ఈ కార్యక్రమం లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్,జిల్లా మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్, మున్సిపల్ చైర్మన్, సీనియర్ నాయకులు, మండల,గ్రామాల ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు,కార్యకర్తలు పాల్గొన్నారు. చివరిగా,యువత భారీ సంఖ్యలో పాల్గొని ఈ మెగా జాబ్ మేళాను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు.

## ఖప్రాయపల్లి ఎస్సీ కాలనీలో వాటర్ ఫిల్టర్ కి ఏటీఎం మిషన్ బిగించిన గ్రామ పంచాయతీ

### సర్పంచ్ కొంగరి యాదగిరి సమక్షంలో...

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 26:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం ఖప్రాయపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ఆదివారం రోజు సర్పంచ్ కొంగరి యాదగిరి సమక్షంలో ఎస్సీకాలనీలో ఫిల్టర్ వాటర్ కి ఏటీఎం మిషన్ బిగించడం జరిగింది. త్రాగు నీరు వృధా కాకుండా తగిన మోతాదులో ప్రజలు వినిగించుకొనే విధంగా ఈ ఏటీఎం మిషన్ ఉపయోగపడుతుందని ప్రజలకి నీటి సమస్య లేకుండా నీటి ఎద్దడి రాకుంట పాలక వర్గం కృషి చేస్తుందని సర్పంచ్ కొంగరి యాదగిరి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, పంచాయతీ కార్యదర్శి,వార్డ్ సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజలు, సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ మద్విరాట్ వీరబ్రహేంద్రస్వాముల వారి కళ్యాణం ఆరాధన మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 26:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆదివారం రోజు భువనగిరి పట్టణంలోని నల్గొండ చౌరస్తా వద్ద గల హనుమాన్ దేవాలయం ఆవరణలోని బ్రహ్మంగారి దేవాలయంలో నిర్వహించిన శ్రీ మద్విరాట్ వీరబ్రహేంద్రస్వాముల వారి కళ్యాణం మరియు ఆరాధన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు పొందారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, భక్తులతో కలిసి మహోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజల శ్రేయస్సు, ప్రాంత అభివృద్ధి కోసం స్వామివారి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ వేడుకలో భువనగిరి పట్టణ మున్సిపల్ చైర్మన్, భువనగిరి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు , కౌన్సిలర్లు,మండల ప్రజాప్రతినిధులు,స్థానిక నాయకులు, ఆలయ నిర్వాహక కమిటి సభ్యులు , భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వివిధ వివాహ కార్యక్రమాలలో మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్



**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 26:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం యాదగిరిపల్లి నివాసులు, భారత్ - పావని, ఆలేరు పట్టణ బిఆర్ఎస్ నాయకుడు జుకంటి ఉప్పలయ్య కురుమ కుమారుడు రాజకుమార్ వివాహం, మెరుగు కృషమూర్తి కుమారిని వివాహం మరియు మందనపల్లి గ్రామ సాహితి - శ్రీకాంత్ వివాహ మహోత్సవంలలో పాల్గొని వధు వరులను ఆశీర్వదించిన ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్. వీరివెంటా బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## పాలడుగులో మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించిన బిజెపి నాయకులు




**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 26:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్ఫూర్తిదాయక 133వ 'మన్ కీ బాత్' కార్యక్రమాన్ని మోత్కూర్ మండలం పాలడుగు గ్రామంలోని 24వ బూతులో వీక్షించడం జరిగింది. ఈ ఎపిసోడ్‌లో ప్రధాని మాట్లాడుతూ భారతదేశపు మొట్టమొదటి పూర్తి స్థాయి డిజిటల్ సెన్సస్‌ను ప్రధాని ప్రకటించారు. పౌరులకు మొబైల్ లేదా ఈమెయిల్ ద్వారా 'స్పెషల్ ఐడి' లభిస్తుంది, దీని ద్వారా కాగిత రహితంగా, అత్యంత గోప్యంగా ధృవీకరణ ప్రక్రియ జరుగుతుంది. మన జాతీయ బాధ్యతగా ఇందులో అందరం భాగస్వాములు అవుదాం. పవన విద్యుత్ (ఔఐఅఎ జుఅవతీస్త్రఎ) రంగంలో గుజరాత్,తమిళనాడు, మహారాష్ట్ర మరియు రాజస్థాన్ రాష్ట్రాలు సాధిస్తున్న ప్రగతి అద్భుతం. ఇది నవభారత సుస్థిర అభివృద్ధికి నిదర్శనం. చిలీ నుండి కర్ణాటక వరకు భగవాన్ బుద్ధుని బోధనలు సమాజ శ్రేయస్సుకు ఎలా తోడ్పడుతున్నాయో ప్రధాని వివరించారు. కచ్‌లోని ఫ్లెమింగోల నుండి ఉత్తరప్రదేశ్‌లో ఏనుగుల సంరక్షణ వరకు, ఛత్తీస్‌గఢ్‌లో కృష్ణ జింకల నుండి రాజస్థాన్‌లో 'గ్రేట్ ఇండియన్ బస్టర్డ్' వరకు దేశవ్యాప్తంగా సాగుతున్న జీవవైవిధ్య పరిరక్షణ ప్రయత్నాలను ప్రధాని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మోత్కూర్ బిజెపి మండల పార్టీ అధ్యక్షులు గుదే మధుసూదన్ యాదవ్, ముక్కామల గణేష్ వెంకన్న, మహేష్ , మచ్చ గిరి , శ్యామల మహేష్, శ్రీనివాస్, శ్యామల నరేష్ , ముక్కామల మత్స్యగిరి,తదితరులు వీక్షించారు.

## మెగా జాబ్ మేళాకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి




**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 26:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి నియోజకవర్గంలో నిరుద్యోగ సమస్యను తగ్గించి యువతకు విస్తృతంగా ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన పత్రిక విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సామాజిక బాధ్యతగా యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని కుంభం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ భారీ జాబ్ మేళాను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. మే 8, 9,10 తేదీలలో భువనగిరి పట్టణంలోని న్యూ డైమెన్షన్ హైస్కూల్ ప్రాంగణంలో ఈ జాబ్ మేళా నిర్వహించబడనుంది. భువనగిరి నియోజకవర్గంతో పాటు పరిసర ప్రాంతాల యువత కూడా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ మెగా జాబ్ మేళాలో దేశవ్యాప్తంగా ప్రముఖ కంపెనీలు పలు రంగాల్లో ఉద్యోగ అవకాశాలను కల్పించనున్నాయి. సుమారు 20కి పైగా సంస్థలు పాల్గొని 3500కి పైగా ఖాళీలను భర్తీ చేయనున్నట్లు తెలిపారు. అర్హతలు: 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ, డిప్లొమా, ఐటీఐ ఇంజనీరింగ్ ఇతర టెక్నికల్ అర్హతలు జీతం: ₹12,000 నుండి ₹40,000 వరకు (అర్హతలు, నైపుణ్యాల ఆధారంగా)యువత స్వయం ఆధారితంగా ఎదగాలంటే ఇలాంటి అవకాశాలను అందిపుచ్చుకోవడం అవసరమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ జాబ్ మేళా ద్వారా వేలాది మంది యువతకు నేరుగా ఉద్యోగాలు లభించే అవకాశం ఉందని తెలిపారు. అభ్యర్థులు తమ రిజ్యూమ్, ఆధార్ కార్డ్, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు మరియు విద్యార్హతల సర్టిఫికెట్లు తీసుకొని హాజరు కావాలని సూచించారు. ముందస్తు నమోదు చేసుకున్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుందని తెలిపారు. భువనగిరి నియోజకవర్గాన్ని ఉపాధి అవకాశాల కేంద్రంగా అభివృద్ధి చేయడం, నిరుద్యోగ యువతకు స్థిరమైన జీవనోపాధి కల్పించడం ఈ కార్యక్రమం లక్ష్యమని ఎమ్మెల్యే గారు స్పష్టం చేశారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్, జిల్లా మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్, మున్సిపల్ చైర్మన్, సీనియర్ నాయకులు, మండల మరియు గ్రామాల ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు. చివరిగా, యువత భారీ సంఖ్యలో పాల్గొని ఈ మెగా జాబ్ మేళాను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు.

## జై గౌడ్ ఉద్యమ నాయకులు జాతీయ అధ్యక్షుడు డాక్టర్ వట్టికూటి రామారావు గౌడ్ కి ఆహ్వాన పత్రిక

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 25:** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం సుద్దాల గ్రామంలోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ కమిటీ చైర్మన్ దంతూరి మల్లయ్య గౌడ్ పెద్ద కుమారుని వివాహ వేడుక సందర్భంగా, జై గౌడ్ ఉద్యమ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ వట్టికూటి రామారావు గౌడ్ కి తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలసి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ కార్యక్రమం ఏప్రిల్ 29న నిర్వహించబడనున్న పెళ్లి వేడుకకు రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు మండల నాయకులు పెద్దఎత్తున హాజరై ఆశీర్వదించాలని కోరుతూ, జై గౌడ్ ఉద్యమ రాష్ట్ర సోషల్ మీడియా కోఆర్డినేటర్ దంతురి శ్రీనివాస్ గౌడ్ ఉద్యమ నాయకులు ఆహ్వానం అందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, సమాజ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న జాతీయ అధ్యక్షుడు ఈ శుభకార్యానికి విచ్చేసి నూతన దంపతులను ఆశీర్వదించలని కోరారు.



# ఘనంగా శ్రీశ్రీశ్రీ రాకమచర్ల వెంకట దాసుపై సంచిక ఆవిష్కరణ



**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** శ్రీశ్రీశ్రీ రాకమచర్ల వెంకట దాసుపై సంచిక ఆదివారం రవీంద్రభారతిలో ముఖ్య అతిథులు ఘనంగా ఆవిష్కరించారు. తెలంగాణ వాగ్గేయ కారులు శ్రీ రాకమచర్ల వెంకట దాసు జీవితం సాహిత్యం పై జరిగిన జాతీయ సదస్సుకు ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ భాష సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేకించి వికారాబాద్ జిల్లా ఉమ్మెత్తల గ్రామంలో రాకమచర్ల వెంకట దాసు పీఠం నెలకొల్పి లక్షకు పైగా సంకీర్తనలు రచించి తెలంగాణ ప్రాంతాన్ని భక్తి ప్రపత్తులతో ముంచెత్తారని చెబుతూ చక్కటి దాస సాంప్రదాయాన్ని కొనసాగిస్తూ వారు రచించిన కీర్తనలు చక్కని భాషా సౌందర్యంతో పండిత పాములను సైతం ఆకట్టుకుంటాయని తెలిపినారు. ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ మా అమ్మ మమ్ములను చిన్నప్పుడు ఒళ్ళో పడుకోబెట్టుకొని రాకంచెర్ల వెంకట దాసు కీర్తనలతో జోల పుచ్చేదని తెలిపారు. తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి డాక్టర్ నామోజు బాలా చారి సంచికను ఆవిష్కరించి రాకమచర్ల వెంకట దాసు కీర్తనలు ప్రచారం చేయడంలో మనమందరం భాగస్వాములను కావాలని ఆయన కీర్తనలు తత్వాన్ని ఈ ప్రపంచానికి అందించాలని ఉద్ఘాటించినారు. జాతీయస్థాయిలో వివిధ యూనివర్సిటీల నుంచి లబ్ద ప్రతిష్టులైన సాహితీవేత్తలు ప్రొఫెసర్లు 20 మందికి పైగా పాల్గొని రాకమచర్ల వెంకట దాసుపై తమ వ్యాసాలతో పత్ర సమర్పణ చేశారు. అనంత వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ తూర్పు మల్లారెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి పాలకుల పాలనలో తెలంగాణ భాషా సాహిత్యాలను నిర్లక్ష్యం చేసి వారి సాహిత్యాన్ని మన పైన రుద్ది మన సాహిత్య సంస్కృతిక సాంప్రదాయాలను మంట కలిపినారని చెబుతూ సాహిత్యంలోని అన్ని ప్రక్రియలు తెలంగాణలోని మొట్టమొదటిసారిగా వచ్చినవని తొలి తెలుగు కవి కూడా తెలంగాణ వాడేనని తొలి తెలుగు కథానిక తొలి తెలుగు సినిమా పాట తొలి తెలుగు కావ్యం తొలి తెలుగు శతకం తొలి తెలుగు యక్షగానం ఇలా చెప్పుకుంటూ పోతే ప్రతి ప్రక్రియ మన తెలంగాణలోని ఉద్భవించిందని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో వికారాబాద్ అక్నాపూర్ భజన బృందం చేసిన భజన నగరం నడిబొడ్డులోని రవీంద్రభారతిలో మారు మ్రోగింది. వెంకట దాసు పై వచ్చిన సంచికను తెలంగాణ సాహిత్య అకాడమీ ముద్రించనుందని ఆ బాధ్యత అకాడమీ చూసుకుంటుందని నామోజు బాలాచారి సెలవిచ్చినారు. ఈ కార్యక్రమంలో అనంత వ్యవస్థాపకులు శ్రీ దోరవేటి అధ్యక్షులు ఆశీర్వాదం, కార్యదర్శి కమలేష్, ఉపాధ్యక్షులు వడచర్ల సత్యం, అనంత సభ్యులు మమ్మద్ రఫూఫోద్దీన్, కడియాల మధుసూదన్, డాక్టర్ డాకన్న, సురేష్, కొనింటి రమేష్, ఆకుల మల్లికార్జున్, ప్రముఖ కవి కృష్ణస్వామి దుబ్బాకుల, తదితరులు పాల్గొన్నారు

# మే 1న జరిగే ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా మేడే వారోత్సవాలను జయప్రదం చేయండి

### సిఐటియు జిల్లా అధ్యక్షులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి పిలుపు





**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 26:** యాదాద్రి భువనగిరి జిల్లా మోటాకొండూర్ మండలం ఆదివారం రోజున సిఐటియు మోటకొండూరు మండల ముఖ్యుల సమావేశం గోసంగి పరమేశ్వర్ అధ్యక్షతన మండల కేంద్రంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిఐటియు జిల్లా అధ్యక్షులు కోమటిరెడ్డి చంద్ర రెడ్డి పాల్గొని మాట్లాడుతూ మే 1న ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా మేడే వారోత్సవాలను అన్ని రంగాల కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. అమెరికా దేశంలోని చికాగో నగరంలో కార్మికులు 18గంటలపని విధానానికి వ్యతిరేకంగా వెట్టి చాకిరికి వ్యతిరేకంగా శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా కార్మిక వర్గం అంతా ఐక్యత తోటి పోరాడి ఎనిమిది గంటల పని విధానం సాధించిన రోజు కార్మికుల హక్కులు సాధించిన రోజు అని అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో పట్టణాల్లో మేడే సందర్భంగా భారీ ర్యాలీలు సభలు నిర్వహించాలని అన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం దానిని తుంగలో తొక్కి కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి కార్మిక హక్కులను కాలరాస్తున్నారని సంఘటిత ఆ సంఘటిత రంగ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యారని కార్మికులు యూనియన్ పెట్టుకునే హక్కు లేదని సంఘటితంగా ఉండే హక్కు లేదని అంటున్నారని ఈ కార్మిక చట్టాలతో అనేక చెడు మార్పులు ముందుకు తీసుకొస్తున్నారని తక్షణమే కార్మిక చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీ కార్మికులకు ప్రతినెల గ్రీన్ ఛానల్ ద్వారా అకౌంట్ లో డబ్బులు వేస్తామని చెప్పి మాట తప్పి మోసం చేస్తుందని 51 జీవోను సవరించి కనీస వేతనం పెంచాల్సిన అవసరం ఉన్నదని అప్పట్లో 2011 సంవత్సరం జనాభా లెక్కల ఆధారంగా 500 జనాభాకు ఒక కార్మికులుగా నియమించారని ఈ 16 సంవత్సరాల కాలంలో గ్రామాల్లో చాలామంది పెరిగారని 2026 జనాభా లెక్కల ప్రకారం గ్రామ పంచాయతీలలో కొత్త కార్మికులను నియమించాలని సూచించారు. కార్మికులందరికీ కనీసవేతనం చట్టం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు గోసంగి పరమేశ్వర్ బోగారం వీరస్వామి మంగళపల్లి చంద్రకళబొట్ల మైసయ్య బుట్ట లక్ష్మీనరసింహ కొంపెల్లి ఎల్లమ్మ మామిడికాయల సోమమ్మ దురుసుగాని పెళ్లి లక్ష్మీనరసింహం బోలికొండ సత్తయ్య వెంకటయ్య దయాకర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సాంబ శివ పరమేశ్వర చిన్న పెద్దమ్మ దేవాలయ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం



**కొండాపూర్ క్రైమ్ మిర్రర్ :** నూతనంగా నిర్మించిన శ్రీ శ్రీ సాంబ శివ పరమేశ్వర చిన్న పెద్దమ్మ దేవాలయ విగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవంలో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రవికుమార్ యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ.. కొండాపూర్ ప్రాంతంలో ఇంతటి భవ్యమైన దేవాలయాన్ని నిర్మించి, శాస్త్రోక్తంగా విగ్రహ ప్రతిష్టాపన చేయడం మన ధర్మ రక్షణలో ఒక గొప్ప అడుగు. భక్తిభావం పెంపొందించే ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనడం సంతోషంగా ఉంది“ అని పేర్కొన్నారు. ఈ ఆలయం స్థానిక భక్తులకు ఒక ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లాలని ఆయన ఆకాంక్షించారు.

# నూతన వధువరులను ఆశీర్వదించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



### పాల్గొన్న రాష్ట్ర మహిళా కార్పోరేషన్ చైర్పర్సన్ బండ్రు శోభారాణి

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 26:** యాదాద్రి భువనగిరి జిల్లా అలేరు పట్టణంలోని దినేష్ గార్డెన్స్ లో జరిగిన మెరుగు కృష్ణమూర్తి - పద్మల కుమారుడు భానుప్రకాష్ - ఆధ్యల వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వధించిన ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు డీసీసీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య మరియు రాష్ట్ర మహిళా కార్పొరేషన్ ఛైర్పర్సన్ బండ్రు శోభారాణి భాస్కర్. వీరివెంటా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# వాసవీ మాత జయంతిని అధికారిక ఉత్సవంగా ప్రకటించిన సీఎం చిత్ర పటానికి పాలాభిషేకం

### ఆలేరు మండల మరియు పట్టణ వైశ్య సంఘం ఆధ్వర్యంలో...



**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 26:** తెలంగాణ ప్రభుత్వం వాసవి మాత జయంతిని అధికారిక ఉత్సవముగా ప్రకటించించినదుకు కృతజ్ఞతలు తెలుపుతూ ఆలేరు మండల మరియు పట్టణ వైశ్య సంఘం ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలభిషేకం చేసారు. ఈ సందర్భంగా సంఘం మండల అధ్యక్షులు కొలనుపాక వార్డు మెంబర్ నాగబండి మధుసూదన్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డికి వైశ్యులు రుణపడి ఉన్నారని ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయడమే కాకుండా వాసవి మాత జయంతిని అధికారిక ఉత్సవంగా ప్రకటించి వైశ్యుల మనుసు గెలుచుకున్నరన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ సముద్రాల సత్యం, సంఘం నాయకులు చోళ్ళేటి ప్రకాష్, గందె అంజయ్య, సముద్రాల శ్రీనివాస్(ఆయిల్), పొద్దుటూరి ఉపేందర్, మంచన మల్లేశం, బెలిదే కాశినాథ్, మంతపురి వెంకటేష్, తోట ప్రశాంత్, సరాబ్ లక్ష్మణ్, సముద్రాల రవి, నాగబండి నాగేందర్, చోళ్ళేటి రాజేష్, చోళ్ళేటి నాగయ్య, బెలిదే సంతోష్, గోరెంటి ఉపేందర్, పద్మ ప్రవీణ్, బచ్చు మణికంఠ మరియు సంఘం సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించినందుకు సీఎం ప్రభుత్వం విప్ ల చిత్ర పటానికి పాలాభిషేకం




**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 26:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్టీసీ కార్మికుల అన్ని సమస్యలను పరిష్కరించి సమ్మెను విరమింప చేరినందుకు గాను స్థానిక ఆలేరు బస్టాండ్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు ప్రభత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య చిత్ర పటాలకు ఐఎన్టీయూసీ కార్మిక శాఖ, కాంగ్రెస్ అనుబంధ సంస్థ చేపట్టిన కార్యక్రమంలో పాలాభిషేకం చేయడం జరిగినది.



## పెగడపల్లిలో ఘనంగా వాసవి మాత జయంతి వేడుకలు – సీఎం రేవంత్ రెడ్డికి ఆర్యవైశ్యుల కృతజ్ఞతలు...!

**జగిత్యాల జిల్లా బ్యూరో(క్రైమ్ మిర్రర్):** పెగడపల్లి మండలంలో ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో శ్రీ వాసవి మాత జయంతి వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. ఆర్యవైశ్య నాయకులు బి. వైకుంఠం ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఈ వేడుకల్లో భాగంగా, వాసవి మాతకు భక్తిశ్రద్ధలతో పాలాభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సీఎం రేవంత్ రెడ్డికి మరియు కాల్వ సుజాతకు ధన్యవాదాలు: శ్రీ వాసవి మాత జయంతిని అధికారికంగా నిర్వహిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు (+.వా) విడుదల చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి కి ఈ సందర్భంగా ఆర్యవైశ్యులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అలాగే, ఈ జీవో విడుదలకు ఎంతగానో సహకరించిన శ్రీమతి కాల్వ సుజాత కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మార్కెట్ చైర్మన్ శ్రీ బుర్ర రాములు గౌడ్ హాజరయ్యారు. అలాగే జిల్లా ప్రచార కమిటీ చైర్మన్ శ్రీ కి. భాస్కర్ గుప్తా గారు విశిష్ట అతిథిగా విచ్చేసి అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు కె. సురేష్, రమేష్, వేణుగోపాల్, వెంకటేశం, చంద్రశేఖర్, శ్రీనివాస్, ఎన్. రమేష్, ఎం. మల్లేశం, శ్రీనివాస్ తదితర సంఘ సభ్యులు మరియు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## బాధ్యతలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి (నాగర్ కర్నూల్):** నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్‌గా హేమంత కేశవ్ పాటీల్ బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు మేరకు నాగర్‌కర్నూల్ జిల్లా 9వ కలెక్టర్‌గా 2019 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారి హేమంత కేశవ్ పాటీల్ ఆదివారం అధికార బాధ్యతలు స్వీకరించారు. జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్‌లో బదిలీపై వెళ్తున్న జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ బాధ్యతల నుంచి రిలీవ్ అవుతూ, నూతన కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.





# ముఖ్యమంత్రి రాకతో స్తంభించిన ఓఆర్ఆర్.. వాహనదారుల వినూత్న నిరసన!

- పుప్పాలగూడ టోల్ గేట్ వద్ద హోరెత్తిన కార్ల హారన్లు
- గంటల తరబడి ట్రాఫిక్ నిలిపివేతపై ప్రయాణికుల ఆగ్రహం



**గండిపేట్.: ( క్రైమ్ మిర్రర్ )** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనల కారణంగా ఔటర్ రింగ్ రోడ్డు పరిసర ప్రాంతాల్లో సామాన్య ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆదివారం పుప్పాలగూడ టోల్ గేట్ సమీపంలో పోలీసులు గంటకు పైగా వాహనాలను నిలిపివేయడంతో, ఆగ్రహించిన వాహనదారులు తమ కార్ల హారన్లను ఏకధాటిగా మోగిస్తూ వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు. నార్సింగి, గచ్చిబౌలి, జనవాడ వంటి ప్రాంతాల్లోని కన్వెన్షన్ సెంటర్లలో జరిగే శుభకార్యాలకు, ప్రైవేట్ కార్యక్రమాలకు ముఖ్యమంత్రి తరచుగా రహదారి మార్గంలో ప్రయాణిస్తుండటమే ఈ సమస్యకు కారణమని ప్రజలు మండిపడుతున్నారు. అత్యవసర పనుల నిమిత్తం బయటకు వెళ్లే వారు, విమానా శ్రయానికి వెళ్లే ప్రయాణికులు ప్రతిరోజూ గంటల తరబడి ట్రాఫిక్‌లో చిక్కుకుపోవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం పుప్పాలగూడ వద్ద పోలీసులు రహదారిని దిగ్బంధించడంతో వాహనదారులు పోలీసులను ప్రశ్నించారు. ఈ క్రమంలో పోలీసులకు, ప్రయాణికులకు మధ్య తీవ్ర వాగ్వివాదం చోటుచేసుకుంది. ప్రశ్నించిన వారిని 'లోపల వేస్తాం' అంటూ పోలీసులు బెదిరించడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో విసిగిపోయిన వందలాది మంది వాహనదారులు రోడ్డుపైనే కార్లు నిలిపివేసి, సైరన్లతో నిరసన తెలుపుతూ ముఖ్యమంత్రి తీరుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. నిత్యం ప్రజల మధ్య ఉండే ప్రజాప్రతినిధుల పర్యటనల వల్ల ప్రజలకే ఇబ్బంది కలగడం ఎంతవరకు సమంజసమని బాధితులు ప్రశ్నిస్తున్నారు. ముఖ్య మంత్రి పర్యటనల సమయంలో కనీసం సర్వీస్ రోడ్ల ద్వారా అయినా ప్రయాణికులను అనుమతించాలని, ప్రోటోకాల్ పేరుతో గంటల తరబడి రోడ్లను మూసివేయడం మానుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

# నిరుద్యోగ సమస్యలను పరిష్కారించటంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

- డివైఎఫ్ఐ ఖమ్మం డివిజన్ కార్యదర్శి రావులపాటి నాగరాజు



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ఖమ్మం డివిజన్ ఆదివారం స్థానిక సుందరయ్య భవనంలో డీవైఎఫ్ఐ డివిజన్ కమిటీ సమావేశం ఖమ్మం డివిజన్ అధ్యక్షులు కూచిపూడి నరేష్ అధ్యక్షతన జరిగిన ఖమ్మం డివిజన్ కమిటీ సమావేశంలో డీవైఎఫ్ఐ ఖమ్మం డివిజన్ కార్యదర్శి రావులపాటి నాగరాజు మాట్లాడుతూ ఉద్యోగ నోటిఫికేషన్లు వేయకుండా నిరుద్యోగులను బీజేపీ కాంగ్రెస్ ప్రభుత్వాలు మోసం చేస్తోందని అన్నారు ఎన్నికలకు ముందు నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలి అని అదేవిధంగా తక్షణమే ప్రభుత్వం ప్రకటించిన విధంగా జాబ్ క్యాలెండర్ విడుదల చేసి ఉద్యోగ నోటిఫికేషన్లు వేయాలి ఎన్నికల హామీలో భాగంగా కేంద్ర ప్రభుత్వం ఏడాదిలో రెండు కోట్లు రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పిన ప్రభుత్వాలు ఆ దిశగా అడుగులు వేయడం లేదు ఇప్పటివరకు కేవలం పాత నోటిఫికేషన్లకు నియామక పత్రాలు అందించారు తప్ప కొత్తగా ఒక్క ఉద్యోగం కూడా వేయలేదు. హైదరాబాద్ నగరంలో 'యూత్ డిక్లరేషన్' ప్రకటించి దానిని అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం వహిస్తోంది. అలాగే సమావేశంలో ఖమ్మం డివిజన్ అధ్యక్షులు కూచిపూడి నరేష్ మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు స్పష్టమైన హామీ ఇవ్వకపోతే జిల్లా వ్యాప్తంగా డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో డీవైఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి రావులపాటి నాగరాజు డివిజన్ అధ్యక్షులు కూచిపూడి నరేష్ డివిజన్ ఉపాధ్యక్షులు యేటా రాజేష్, ఎర్ర సాయి కుమార్ కోర్లపాటి రాజేష్ ధనాలకోట రవికుమార్ డివిజన్ కమిటీ సభ్యులు ఇనపనురి వర్షిత్ నరేష్ గోపి తదితరులు పాల్గొన్నారు.

# గాంధీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం




**చండూరు, క్రైమ్ మిర్రర్:** చండూరులోని వాటర్ ట్యాంక్ సెంటర్ లో ఆదివారం గాంధీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రమును కోడి బ్రదర్స్ ప్రారంభించారు. అనంతరం చండూరు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ ఎండల తీవ్రత రోజురోజుకు పెరిగిపోతున్నదని, నిత్యం పరిసర గ్రామాల నుండి చండూరు పట్టణానికి వివిధ పనుల కోసం ప్రజలు వస్తుంటారని, వారి దాహార్తిని తీర్చుడానికి ఇలాంటి చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. గాంధీజీ ఫౌండేషన్ ప్రతినెల నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేయడంతో పాటు... సామాజిక అవసరాల కోసం ఇటువంటి సేవా కార్యక్రమాలు చేస్తూ వస్తుందని తెలిపారు. ఎండలు మండిపోతున్న తరుణంలో బాటసారులకు, ప్రయాణికులకు చల్లని సురక్షితమైన నీటిని అందించడం మాకు ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బూతరాజు దశరథ, కౌన్సిలర్లు కోడి సుష్మా వెంకన్న, బుషిపాక వాసు, కటకం రమేష్, కో ఆప్షన్ సభ్యులు కల్లెట్ల చంద్రకళ మారయ్య సాగర్, ఖలీల్, షరీఫ్ , మొగుదాల వెంకన్న, కారింగు రామ్మూర్తి, పున్న ధర్మేందర్, భీమనపల్లి శేఖర్, ఐతరాజు మల్లేష్, పందుల సత్యం, బోడ వెంకటేశం, గజ్జల కృష్ణారెడ్డి, బ్యాట్ వెంకన్న, సంగెపు శ్రీనివాసులు, సరికొండ వెంకన్న, బోడ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో వాసవి మాత జన్మదిన వేడుకలు

**అమ్మవారికి బంగారు కిరీటం అలంకరణ**

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో మాఘ శుద్ధ దశమి సందర్భంగా అమ్మవారి పుట్టినరోజు వేడుకలు ఆదివారం అంగరంగ వైభవోపేతంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వేకువ జామున సుప్రభాత సేవతో ఉత్సవాలను ప్రారంభించి అభిషేకాలు నిర్వహించారు. గీతా పారాయణం, హనుమాన్ చాలీసా పటించారు. అనంతరం పల్లకి సేవ నిర్వహించి సామూహిక కుంకుమార్చన చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు దేవాలయానికి విచ్చేసి ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఆలయ ట్రస్ట్ చైర్మన్ జూలూరు రమేష్ బాబు ఆధ్వర్యంలో అమ్మవారి డోలహారణం నిర్వహించారు. అమ్మవారిని ఉయ్యాలలో ఉంచి భక్తులు జన్మదినం వేడుకలు నిర్వహించారు.



**బంగారు కిరీటం అలంకరణ...**

అమ్మవారి జన్మదినం సందర్భంగా ఆదివారం వాసవి కన్యకా పరమేశ్వరి మాత విగ్రహాన్ని బంగారు కిరీటంతో అలంకరించారు. ఆలయ ఆచారం ప్రకారం కిరీటాన్ని డప్పు వాయిద్యాలతో ఆలయానికి తీసుకొచ్చి అమ్మవారికి అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ట్రస్ట్ చైర్మన్ జూలూరు రమేష్ బాబు మాట్లాడుతూ 2022 సంవత్సరంలో అమ్మవారి కి బంగారు కిరీటం చేయించాలని సంకల్పించినట్లు తెలిపారు. దాతల సహకారంతో దాదాపు 50 లక్షల రూపాయల విలువచేసే బంగారంతో అమ్మవారి కిరీటమును చేయించమన్నారు. ప్రతి ఏటా ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కిరీటం కోసం సహకరించిన దాతలు అందరికీ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ... వాసవి మాత జన్మదినం ను రాష్ట్ర పండుగగా ప్రకటించడంపై ధన్యవాదాలు చెబుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి యనమల రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి కృతజ్ఞతలు చెప్పారు. ఆలయంలో మరిన్ని అభివృద్ధి పనులు చేసేందుకు ప్రణాళిక ప్రకారం ముందుకు సాగుతున్నట్లు ఆలయ ట్రస్ట్ చైర్మన్ జూలూరు రమేష్ బాబు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ, మాజీ వైస్ ఎంపీపీ కొండూరు గోవర్ధన్, మండల ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు గంధం ప్రసాద్, పట్టణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు వాస శేఖర్, వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ వి 108 ఏ గవర్నర్ కల్మీచర్ల రమేష్, డిస్టిక్ ఆఫీసర్స్ చిగుళ్లపల్లి శ్రీధర్, గుగ్గిళ్ళ శంకర్, మహాసభ నాయకులు సంబు ముత్యాలు, అప్పాయిపల్లి శ్రీనివాస్, గంప వెంకటేష్, గంప శ్రీనివాస్, మండల ఆర్యవైశ్య మహిళా సంఘం అధ్యక్షురాలు గోవిందు మౌనిక, వాసవి క్లబ్ అధ్యక్షుడు బాదం హరీష్, వనిత క్లబ్ అధ్యక్షురాలు బాదం సాయి లక్ష్మి తదితరులతో పాటు అధిక సంఖ్యలో మహిళలు భక్తులు పాల్గొన్నారు.

# వరి కొనుగోలు కేంద్రాల ఆలస్యం 'ఆందోళనలలో రైతాంగం

- వర్షాల భయం మధ్య రైతాంగం కష్టాలు
- ఎప్పుడు కొనుగోలు చేస్తారు? అనే అనిశ్చితి
- మధ్యవర్తులకు తక్కువ ధరకు అమ్మాల్సిన పరిస్థితి
- తాత్కాలిక గిడ్డంగులు ఏర్పాటు చేయాలి : గ్రామీణ రైతులు

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** జయశంకర్ జిల్లా మహాదేవపూర్ మండలంలోని పలు గ్రామాల్లో పంట కోత దశలో ఉన్న రైతులు ప్రస్తుతం తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ముఖ్యంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఇంకా పూర్తిస్థాయిలో ప్రారంభం కాకపోవడం, మరోవైపు వర్షాలు వచ్చే సూచనలు ఉండటం రైతుల పరిస్థితిని మరింత సంక్లిష్టంగా మార్చింది. జిల్లాలోని మహాదేవపూర్ మండలంలోని పలు గ్రామాల్లో ఇప్పటికే కోసిన పంటను పొలాల దగ్గర లేదా రహదారుల పక్కన నిల్వచేసిన రైతులు, ఎప్పుడు కొనుగోలు జరుగుతుంది? అన్న అనిశ్చితితో వేచి చూస్తున్నారు. అధికారుల ప్రకటనలు వచ్చినప్పటికీ, అనేక చోట్ల కేంద్రాలు ఇంకా ప్రారంభం కాలేదని రైతులు ఆరోపిస్తున్నారు. వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో రైతుల్లో భయం మరింత పెరిగింది. తడిసిన ధాన్యం నాణ్యత తగ్గిపోవడంతో కనీస మద్దతు ధర కూడా దక్కకపోవచ్చని వారు అంటున్నారు. కొన్ని ప్రాంతాల్లో ఇప్పటికే తేలికపాటి వర్షాలు పడటంతో పంట నష్టం జరిగిందని సమాచారం. ఈ పరిస్థితికి నిరసనగా పలుచోట్ల రైతులు




రహదారులపై ధాన్యపు సంచులు పెట్టి నిరసనలు చేపడుతున్నారు. స్థానిక అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని, కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి తడిసిన ధాన్యాన్ని కూడా స్వీకరించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. రైతు సంఘాల నేతలు మాట్లాడుతూ, ప్రభుత్వం ముందస్తు ఏర్పాట్లు చేయకపోవడం వల్లే ఈ పరిస్థితి వచ్చింది. వెంటనే చర్యలు తీసుకోకపోతే రైతులు భారీ నష్టాలు చవిచూడాల్సి వస్తుంది అని హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి, తాత్కాలిక గిడ్డంగులు ఏర్పాటు చేసి, రైతులకు స్పష్టమైన మార్గదర్శకాలు ఇవ్వాలని నిపుణులు సూచిస్తున్నారు. మొత్తానికి, కొనుగోలు కేంద్రాల ఆలస్యం మరియు వర్షాల బెడద మధ్య రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలు త్వరగా పరిష్కారం కావాల్సిన అత్యవసర అంశంగా మారాయి.

# ఎల్లమ్మ పోచమ్మ దేవాలయానికి రూ.1 లక్ష విరాళం మాద్రి పృథ్వీరాజ్

**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఏప్రిల్ 26:** పటాన్‌చెరు నియోజకవర్గం జెపి కాలనీ డివిజన్ పరిధిలోని సాయి గణేష్ కాలనీలో నూతనంగా నిర్మించిన శ్రీ ఎల్లమ్మ పోచమ్మ దేవాలయ స్థిర విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, ఎండిఆర్ ఫౌండేషన్ కో-ఫౌండర్ మాద్రి పృథ్వీరాజ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి నిమిత్తం పృథ్వీరాజ్ ఒక లక్ష రూపాయలు విరాళంగా



అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేవాలయాలు సమాజంలో ఐక్యత, ఆధ్యాత్మికతను పెంపొందించే కేంద్రాలుగా నిలుస్తాయని పేర్కొన్నారు. స్థానిక ప్రజలు సమిష్టిగా ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు రాంరెడ్డి, మాజీ అధ్యక్షుడు సంతోష్ నాయక్, శ్రీనివాస్ గౌడ్, శ్రీధర్, నరేష్, సంతోష్ తదితరులు, కాలనీ పెద్దలు, వాసులు పాల్గొన్నారు.

# పెళ్లింట తీవ్ర విషాదం.. సరదాగా ఈతకు వెళ్లి ప్రాణాలు కోల్పోయిన బాలుడు!

**జగిత్యాల జిల్లా బ్యూరో(క్రైమ్ మిర్రర్):** బంధువుల ఇంట్లో పెళ్లి వేడుకకు వెళ్లిన ఆ బాలుడి పాలిట ఈత సరదా శాపంగా మారింది. స్నేహితులతో కలిసి వ్యవసాయ బావిలో ఈతకు వెళ్లిన ఓ నిండు ప్రాణం జలసమాధి అయ్యింది.



పండగలా జరగాల్సిన పెళ్లింట ఈ ఘటనతో తీవ్ర విషాదం అలుముకుంది. గొల్లపల్లి మండలం లోతునూరు గ్రామ శివారులో ఈ హృదయ విదారక ఘటన చోటుచేసుకుంది. మృత్యువుగా మారిన ఈత సరదా.బుగ్గారం మండలం బీర్సాని గ్రామానికి చెందిన కాంపెల్లి మానస, (లేట్) సంపత్ దంపతుల కుమారుడు రితేష్.. లోతునూరు గ్రామంలో జరిగిన ఓ వివాహ వేడుకకు హాజరయ్యాడు. ఆదివారం మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో స్నేహితులతో కలిసి లోతునూరు గ్రామ శివారులోని ఓ వ్యవసాయ బావి వద్దకు వెళ్లాడు. ఈత కొట్టాలనే ఉత్సాహంతో బావిలోకి దిగిన రితేష్, ప్రమాదవశాత్తు అందులో మునిగిపోయి ప్రాణాలు విడిచాడు. అప్పటివరకు తమ కళ్లెదుటే ఆడుకున్న కొడుకు విగతజీవిగా మారడంతో తల్లి మానస కన్నీరుమున్నీరుగా విలపిస్తోంది. తండ్రిని కోల్పోయి అప్పటికే లోటులో ఉన్న ఆ కుటుంబానికి, ఇప్పుడు కొడుకు కూడా దూరం కావడం స్థానికులను కంటతడి పెట్టిస్తోంది. పోలీసుల సీరియస్ వార్నింగ్ – దర్యాప్తు ముమ్మరం. మృతుని తల్లి కాంపల్లి మానస ఇచ్చిన ఫిర్యాదు మేరకు గొల్లపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు ప్రజలకు, ముఖ్యంగా యువతకు, తల్లిదండ్రులకు ఘాటైన హెచ్చరికలు జారీ చేశారు: తల్లిదండ్రులదే పూర్తి బాధ్యత: వేసవి కాలం లేదా సెలవుల్లో పిల్లలు ఎక్కడికి వెళ్తున్నారు, ఎవరితో వెళు_న్నారు అనే దానిపై తల్లిదండ్రులు నిరంతరం ఓ కన్నేసి ఉంచాలి. మీ చిన్న నిర్లక్ష్యం కన్నబిడ్డల ప్రాణాలను బలితీసుకుంటుంది. ఈత రాకుండా లేదా సరైన అనుభవం లేకుండా వ్యవసాయ బావులు, చెరువులు, కుంటల్లోకి సరదా కోసం దిగడం ఏమాత్రం శ్రేయస్కరం కాదు. నీటి లోతు తెలియకుండా దిగితే ప్రాణాలు గాలిలో కలిసినట్టే!యువతకు సూచన: క్షణికావేశంలో, సరదా కోసం లేదా స్నేహితుల ప్రోత్సాహంతో ప్రమాదకరమైన సాహసాలు చేయవద్దు. మీ ప్రాణం మీ కుటుంబానికి ఎంతో విలువైంది.

# జన గణనను పారదర్శకంగా, సమగ్రంగా నిర్వహించాలి

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు**

**యాదాద్రి జిల్లా, ఏప్రిల్ 26, క్రైమ్ మిర్రర్:** జన గణన-2027 ను పారదర్శకంగా, సమగ్రంగా నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు




అన్నారు.ఆదివారం బీబీనగర్ లోని ఎంపీడీవో కార్యాలయంలో సూపర్వైజర్స్ ఎన్యుమరేటర్లకు. జనగణన- 2027 ఫేజ్2 శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జనగణన శిక్షణ తరగతులు పూర్తి అవగాహన కలిగి గృహాల గణనలో ఎలాంటి తప్పులకు తావు లేకుండా ఖచ్చితంగా నిర్వహించాలని సూచించారు. ప్రతి వివరాన్ని కచ్చితంగా నమోదు చేసే విధానాన్ని సమగ్రంగా చేపట్టాలన్నారు. ప్రతి అధికారి తమ బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తించాలని సూచించారు. అలాగే ఎన్యూమరేటర్లు మరియు సూపర్వైజర్లకు శిక్షణను సమగ్రంగా, నాణ్యంగా అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ , మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్, సంబంధిత అధికారులు, సూపర్వైజర్లు, ఎన్యుమరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# శారీరక,మానసిక ఆరోగ్యానికి యోగా మేలు

- ఆనందం... ఆరోగ్యం... హ్యాపీ సండే
- మున్సిపల్ చైర్ పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్




**చౌటుప్పల్,ఏప్రిల్ 26,క్రైమ్ మిర్రర్:** యోగాభ్యాసం శారీరక,మానసిక ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ అన్నారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యక్రమంలో భాగంగా, ఆదివారం 'సండే హ్యాపీ డే' కార్యక్రమాన్ని స్థానిక పైలాన్ పార్క్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ... నిత్యం కష్టపడే పారిశుధ్య కార్మికులు తమ అలసటను మర్చిపోయి ఉత్సాహంగా ఉండాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. "నేటి కాలంలో తెల్లవారుజామునే నిద్రలేచి సమాజం కోసం శ్రమించేది పారిశుధ్య కార్మికులు మాత్రమే, వీరి సేవలు వెలకట్టలేనివన్నారు.నిత్యం యోగాసనాలు వేయడం వల్ల వెన్నునొప్పి, మోకాళ్ల నొప్పుల వంటి సమస్యల నుంచి ఉపశమనం పొందవచ్చునని సూచించారు. అధికంగా సెల్ ఫోన్లలో రీల్స్ చూడడం వల్ల శారీరక జడత్వంతో పాటు మానసిక సమస్యలు వచ్చే అవకాశం ఉందని దానికి దూరంగా ఉండి క్రీడలు, వ్యాయామం వైపు మొగ్గు చూపాలి అని సూచించారు.అందరూ కలిసికట్టుగా కృషి చేసి చౌటుప్పల్ నగరాన్ని 'స్వచ్ఛ మరియు ఆరోగ్యకరమైన చౌటుప్పల్'గా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా వాకర్లు, స్థానిక ప్రజలు, ప్రజా ప్రతినిధులు,పారిశుధ్య కార్మికులు ఉత్సాహంగా యోగాసనాలు, వ్యాయామాలు మరియు ఆటపాటల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 18వ వార్డ్ కౌన్సిలర్ బుడ్డ సురేష్, 2వ వార్డ్ కౌన్సిలర్ పోలేపల్లి లక్ష్మి, ప్రజా నాయకులు చింతల సాయిలు, పోలేపల్లి ముత్తయ్య, మున్సిపల్ సానిటరీ ఇన్‌స్పెక్టర్ కె. హనుమాన్ ప్రసాద్, పర్యావరణ ఇంజనీర్ ఎం. రేణు కుమార్, జవాన్లు గంగదేవి అంజయ్య, బోదుల నరసింహ,మున్సిపల్ పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి జిల్లా నూతన కలెక్టర్‌గా ప్రతీక్ జైన్ బాధ్యతల స్వీకరణ

**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఏప్రిల్ 26:** సంగారెడ్డి జిల్లా నూతన కలెక్టర్‌గా ప్రతీక్ జైన్ ఆదివారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా సమగ్ర అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తానని తెలిపారు. ప్రజలకు పారదర్శకంగా, వేగవంతంగా ప్రభుత్వ సేవలు అందేలా చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు. నూతన కలెక్టర్ బాధ్యతల స్వీకరణ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాధురి, కలెక్టరేట్ అధికారులు, సిబ్బంది ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు..




# పక్కదారి పట్టిన 'పాఠశాల సామాగ్రి'

- స్థానిక నాయకుల కనసందనలో అక్రమ విక్రయాలు
- ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన చర్యలు శూన్యం
- ఎంఈఓ మౌనం వెనుక అంతర్యం ఏమిటి?
- స్థానిక మంత్రి జోక్యం చేసుకోవాలంటున్న కేదారి గీత





**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** మహాదేవ్‌పూర్ బాలుర పాఠశాలలో లక్షల విలువైన ప్రభుత్వ సంపద అక్రమంగా తరలించారు అని మంథని నియోజక వర్గ మహిళా విభాగం అధ్యక్షురాలు కేదారి గీత ఆరోపించారు. వివరాల్లోకి వెళితే మహాదేవ్‌పూర్ మండల కేంద్రంలోని బాలుర పాఠశాలలో శిథిలావస్థలో ఉన్న 8 తరగతి గదులను డిస్మాంటిల్ చేయగా వచ్చిన సుమారు రూ. 5-6 లక్షల విలువైన కలప, ఇతర సామాగ్రిని బహిరంగ వేలం వేయకుండా అక్రమంగా తరలించారని దీని గురించి ఎంఈఓ, ఏఈ లను వివరణ కోరగా మాకు ఎలాంటి సంబంధం లేదు అని నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గీత మాట్లాడుతూ గత వారం జిల్లా కలెక్టర్, డిఈఓలకు ఫిర్యాదు చేయగా ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఫిర్యాదు తర్వాత కూడా అక్రమ రవాణా కొనసాగిందని అన్నారు. రూ. 5-6 లక్షల విలువైన కలప, రూ. 10 లక్షల వరకు విలువ చేసే మట్టితో కలిపి మొత్తం ప్రభుత్వ సంపద అన్యాక్రాంతమైంది, బహిరంగ వేలం నిర్వహించకుండా, సొమ్ము ప్రభుత్వ ఖాతాలో జమ కాకుండా వ్యక్తుల జేబుల్లోకి వెళ్లింది. గ్రామపంచాయతీ పాలక వర్గం, అధికారులు కుమ్మక్కై ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై తక్షణమే స్థానిక మంత్రి శ్రీధర్ బాబు స్పందించి అక్రమంగా తరలించిన మెటీరియల్ మొత్తాన్ని తిరిగి పాఠశాలకు చేర్చాలని డిమాండ్ చేశారు, నిబంధనల ప్రకారం బహిరంగ వేలం నిర్వహించి, వచ్చిన సొమ్మును ప్రభుత్వ ఖజానాలో జమ చేయాలి. ఈ అక్రమానికి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు.

# ఘనంగా వాసవి మాత జయంతి ఉత్సవాలు



**యాదాద్రి జిల్లా, ఏప్రిల్ 26, క్రైమ్ మిర్రర్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా ,జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో ఆదివారం వైశాఖ శుక్ల పక్ష దశమి వాసవి మాతా జయంతి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు ,జిల్లా యువజన, క్రీడాల అధికారి ధనంజనేయులు , ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన గావించి,పూల మాలతో అమ్మ వారికీ అలంకరించారు .ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. ఆర్యవైశ్య సంఘాల అభ్యర్ధన మేరకు, వాసవీ మాత జయంతిని వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవి జయంతి రాష్ట్ర పండుగగా గుర్తించిందన్నారు . ఈ నిర్ణయంతో 26 ఏప్రిల్ 2026న,తెలంగాణవ్యాప్తంగా ఉన్న వాసవి దేవాలయాలు, ఆర్యవైశ్య సత్రాలలో ప్రభుత్వ లాంఛనాలతో వేడుకలు జరగుతున్నాయని తెలియ జేశారు. అనంతరం జిల్లా యువజన మరియు క్రీడాల అధికారి కే ధనంజనేయులు మాట్లాడుతూ ప్రతి ఏటా 'వైశాఖ శుక్ల పక్ష దశమి' రోజున వాసవీ మాత జయంతి అని దీనిలో భాగంగా ఈ సంవత్సరం వాసవీ మాత పండుగ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా వేడుకలు నిర్వహిస్తునామని వాసవీ మాత జయంతిని రాష్ట్ర పండుగగా గుర్తించడం పట్ల ఆర్యవైశ్య సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య వాసవి సంఘం అధ్యక్షులు మహేష్ , డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ కే . చంద్రశేఖర్ ,వాసవి సంఘం రీజినల్ సెక్రటరీ ఏ .రమేష్, వాసవి సంఘం సెక్రటరీ జే . హనుమంత రావు గారు వాసవి మెంబర్లు,పి . మనోహర్ , యన్ . వెంకటేశ్వర్లు , ఎస్ . కృష్ణమూర్తి , జి .శ్రీనివాస్ , పి సోమన్న , కే . రాజేందర్, కార్యాలయ సిబ్బంది మురళి , శ్రీనివాస్ పాల్గొన్నారు.

# కుమ్మర సంఘం మోటాకొండూర్ మండలం సర్వసభ్య సమావేశం



**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 26:** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని 20 గ్రామాల కుమ్మరి సంఘం సర్వసభ్య సమావేశం ఆదివారం రోజు జరిగినది. తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం (టిఆర్కెఎస్) అధ్యక్షుడు నడికుడి జయంతి రావు,వర్కింగ్ ప్రెసిడెంట్ ఏడుకొండల వెంకటేశం, ప్రధాన కార్యదర్శి మల్కాజిగిరి దయానంద్, కోశాధికారి ఆమంచి రాజలింగంల నాయకత్వంలో యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఓరుగంటి గోపాల్, ప్రధాన కార్యదర్శి దరిపల్లి ప్రవీణ్ కుమార్,కోశాధికారి తాడూరి ఆంజనేయులు,డిసిఎం, అసోసియేట్ అధ్యక్షులు తాడూరి వెంకటేశంల ఆదేశాలతో జిల్లా యువత విభాగం అధ్యక్షులు జివిలీకపల్లి వెంకటేష్ ఆధ్వర్యంలో ఈ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ త్వరలో యాదాద్రి భువనగిరి జిల్లాలో బహిరంగ సభ నిర్వహిస్తున్నామని అన్నారు. కుమ్మరుల అభివృద్ధి నా లక్ష్యం అని, కుమ్మరులను బీసీ.బి నుండి బీసీ.ఎ లోకి మార్చాలని, గ్రామ దేవతల ఆలయాలలో ప్రధాన పూజారులుగా పనిచేస్తున్న కుమ్మరులకు ధూప, దీప, నైవేద్యముల క్రింద 10,000 పదివేల రూపాయలు నెలవారీ వేతనం ఇవ్వాలని, వృత్తి పని చేసుకునే కుమ్మరులకు వృత్తికి కావలసిన పనిముట్లను ప్రభుత్వం ఇవ్వాలని, 55 సంవత్సరాలు పైబడిన వారికి 6000 రూపాయలు పెన్షన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రతి జిల్లాలో కుమ్మర వాముల నిర్మాణం కొరకు చిన్న పరిశ్రమలు ఏర్పాటు చేసుకొనుటకు మూడు ఎకరాల భూమితో పాటు రెండు లక్షల రుణం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. త్వరలో నిర్వహించబోయే కుమ్మరుల మహా బహిరంగ సభకు వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర వృత్తిదారుల ప్రధాన కార్యదర్శి గంగదారి జంగయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి దరిపల్లి ప్రవీణ్ కుమార్, కోశాధికారి తాడూరి ఆంజనేయులు, డిసిఎం అసోసియేట్ అధ్యక్షుడు తాడూరు వెంకటేశం, గౌరవ సలహాదారులు చిన్నగారి బలరాం, తాడూరి బాల శంకర్, ఉపాధ్యక్షులు దొమ్మాటి మహేష్, వృత్తిదారుల విభాగం అధ్యక్షుడు శనిగారి కృష్ణ, యువత విభాగం అధ్యక్షులు జివిలీకపల్లి వెంకటేష్, జిల్లా సభ్యులు గంగదారి దయాకర్, మరియు మోటకొండూరు మండలం 20 గ్రామాల అధ్యక్ష కార్యదర్శులతో పాటు కుమ్మర ప్రజానీకం అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.